శివనామస్మరణ

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల్లో మహా శివరాత్రి సందర్భంగా శనివారం శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. విద్యుత్ దీపాల వెలుగుల్లో ఆలయాలు కనువిందు చేశాయి. భక్తులు తమ కోర్కెలు తీర్చాలని శివుడికి మొక్కులు చెల్లించారు. శనివారం రాత్రంతా జాగరణ, భజనలు చేశారు. వేదపండితుల ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. పలువురు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు స్వామివారికి సమర్పించారు. ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అనుబంధ దేవస్థానం శ్రీ రామలింగేశ్వరస్వామి సన్నిధిలో ఆలయ ఈవో కందుల సుధాకర్ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం నిర్వహించగా భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. దైవ మార్గంలో ప్రయాణిస్తే సమస్యలు దూరమవుతాయని హుజూరాబాద్ ఆర్డీవో బి. హరిసింగ్ అన్నారు. బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో జ్యోతిర్లింగ అభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపవాసం, జాగరణ, సాంప్రదాయాలకు నిలువుటద్దమని, బ్రహ్మకుమారీస్ ప్రజలకు సేవలు అందిస్తూ సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. తిమ్మాపూర్ మండలంలోని మృత్యుంజయ శ్రీవాలయంలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఎక్సైజ్ జడ్జి శ్రీనిజ, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు, ఈఓఎన్‌సీ వెంకటేశ్వర్లు, సీఐ రమేశ్, ఎస్సై ప్రమోద్‌రెడ్డి, కమిటీ చైర్మన్, కార్యదర్శులు మోహన్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, జగదీశ్వర్ పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కొన్ని ఆలయాలకు భక్తులు పోటెత్తగా దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో నిలుచున్నారు. ఆలయాల్లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీలు, వివిధ సంఘాలు, యూత్ క్లబ్‌ల ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బంది రాకుండా ఏర్పాట్లు చేశారు. శివరాత్రి వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


శంకరపట్నం: చింతలపల్లి భ్రమరాంబికా మల్లికార్జునస్వామి దేవాలయంలో శివకల్యాణం


చొప్పదండి పట్టణంలోని శివకేశవాలయంలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు


మానకొండూర్: తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీకాలనీలోని మృత్యుంజయ ఆలయంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్


శంకరపట్నం: ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న చింతలపల్లి భ్రమరాంబికామల్లిఖార్జున ఆలయ కమిటీ సభ్యులు


రామడుగు: గోపాల్‌రావుపేట గ్రామంలోని దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


వీణవంక: నర్సింగాపూర్ గ్రామంలో శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ప్రత్యేక పూజలు


గన్నేరువరం: ఖాసీంపేట గ్రామంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న ఎస్సై సురేందర్ కుటుంబ సభ్యులు, భక్తులు


చొప్పదండి: శివకేశవాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, తదితరులు


హుజూరాబాద్: శివలింగానికి పూజలు చేస్తున్న ఆర్డీవో హరిసింగ్, బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు, తదితరులు


జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు


హుజూరాబాద్ శివాలయంలో భక్తుల ప్రత్యేక పూజలు


గంగాధర: కొండన్నపల్లిలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పూజలు


మానకొండూర్: గంగిపల్లిలో శివపార్వతుల కల్యాణం


మానకొండూర్: లింగాపూర్‌లో భక్తుల పూజలు


సైదాపూర్ మండలం బొమ్మకల్‌లో..

క్లుప్తంగా

సన్మానం


సన్మానిస్తున్న గ్రామ యువకులు

రామడుగు: మండలంలోని చిప్పకుర్తి గ్రామానికి చెందిన పులి ఆంజనేయులుగౌడ్ పవర్ లిఫ్టింగ్ 93 కిలోల విభాగంలో తెలంగాణ తరుపున బంగారు పతకం సాధించాడు. శనివారం గ్రామానికి చెందిన యువకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

'ఈటల ఏమి అభివృద్ధి చేసిండో చెప్పాలి'


మాట్లాడుతున్న శ్రీనివాస్‌యాదవ్

వీణవంక: హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఈటల రాజేందర్ చేసింది ఏమి లేదని చేసినట్టు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. మండల కేంద్రంలో శనివారం మాట్లాడారు. ఉపఎన్నిక జరిగి 16నెలలు గడిచినా ఇప్పటివరకు ఎమ్మెల్యే చిల్లిగవ్వ పనిచేయలేదని, సీఎం కేసీఆర్‌పై పోటీ చేస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ భరోసా యాత్ర పేరుతో ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని, సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై విమర్శలు చేస్తే సహించమని, ఇప్పటికైనా హుజూరాబాద్ అభివృద్ధికి తోడ్పడాలని, లేదంటే గ్రామాల్లో తిరగనివ్వమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గోపు వెంకట్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, రాజయ్య, దాసారపు లక్ష్మణ్, శ్రీనివాస్, సంపత్, శంకర్, రవి, గణేశ్ తదితరులు ఉన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి


ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న ప్రజాప్రతినిధులు

చొప్పదండి: పట్టణంలోని వివేకానంద చౌరస్తా నుంచి ఆర్నకొండ వైపు ఉన్న నక్ష బండ్లబాటను వెలికి తీసి శివకేశవాలయం వెళ్లే భక్తులకు ఉపయోగపడేలా చేయాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు భక్తులు, ప్రజాప్రతినిధులు విన్నవించారు. గతంలో 17 గుంటల భూమిని అప్పటి రెవెన్యూ అధికారులు వెలికితీసి కబ్జాదారులకు నోటీసులు జారీ చేసి స్వాధీనం చేసుకున్నారని, సదరు ఫైల్ కోసం రెవెన్యూ కార్యాలయానికి వెళ్తే లభ్యం కావడంలేదని అధికారులు సమాధానం ఇవ్వడం, సర్వే చేయాలని విన్నవించినా అధికారులు పెడచెవిన పెట్టడం అనుమానాలకు తావిస్తోందని ఎమ్మెల్యేకు తెలిపారు. శ్మశాన వాటిక నుంచి కాకుండా నక్ష బాట నుంచి భక్తులు దేవాలయానికి వెళ్లేలా చేయాలని, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని, బాటను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. శివరాత్రిని పురస్కరించుకొని శనివారం ఎమ్మెల్యే శివకేశవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, కులసంఘాల ప్రతినిధి చీకట్ల లచ్చయ్య ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి


క్రీడకారులను అభినందిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

హుజూరాబాద్: క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. హన్మకొండ జిల్లాలో సీఎం కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని హాకీ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్‌లో హుజూరాబాద్ టీం విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా శనివారం క్రీడాకారులను బండ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాట్లాడుతూ..హుజూరాబాద్ క్రీడాకారులకు పుట్టినిల్లని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, నాయకులు వర్ధినేని రవీందర్‌రావు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత

కరీంనగర్‌క్రైం:: రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేస్తున్న వ్యక్తిని వన్‌టౌన్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌కు చెందిన ఊర శంకర్ కట్టరాంపూర్, అలుగునూర్‌తో పాటు ఇతర ప్రాంతాల నుంచి రేషన్ బియ్యం రూ.10 చొప్పున 30 క్వింటాళ్లు కొని రూ.15 చొప్పున మహారాష్ట్రకు చెందిన మహేశ్‌కు అమ్మేందుకు తన ఇంట్లో నిల్వ చేయగా శనివారం వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి రూ.39,000 విలువ గల రేషన్‌బియ్యం స్వాధీనం చేసుకొని పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

కొనసాగుతున్న నిరాహార దీక్ష


దీక్షలో భూ నిర్వాసితులు

గంగాధర: పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని పది రోజుల క్రితం మండలంలోని మంగపేట గ్రామానికి చెందిన నారా యణపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితులు చేపట్టిన నిరాహారదీక్ష కొనసాగుతోంది. రిజర్వాయ ర్ నిర్మాణం పరిహారం ఇంతవరకు మంజూరు చేయలేదని ఈనెల 9న నిరా హార దీక్ష ప్రారంభించారు. శనివారం శివరాత్రి రోజు సైతం చెరువు కట్ట వద్ద వేసిన టెంటు కింద పలువురు నిర్వాసితులు నిరహార దీక్షలో కూర్చున్నారు.

మహిళలు లక్ష్యంతో ముందుకుసాగాలి


ఆశా మాలవియను సన్మానిస్తున్న అధికారులు

మానకొండూర్‌రూరల్: భారతదేశం మహిళలకు సురక్షిత ప్రదేశమని ప్రపంచానికి తెలియపర్చడానికి మధ్యప్రదేశ్‌కు చెందిన క్రీడాకారిణి, మౌంటైనర్ ఆశామాలవియ సైకిల్‌యాత్ర చేపట్టింది. అందులో భాగంగా 110వ రోజు మండలంలోని శ్రీనివాసనగర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించింది. పాఠశాల సిబ్బంది ఆమెకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గుజరాత్ నుంచి ప్రారంభమైన యాత్ర 250 రోజుల్లో 25వేల కి.మీ కొనసాగుతుందన్నా. ప్రతి మహిళా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, గర్ల్స్, చైల్డ్ వెల్ఫేర్ అధికారి కృపారాణి, ప్రిన్సిపాల్ స్వప్న, సఖీ అడ్మిన్ లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

గన్నేరువరం: రైతులు, మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మాదాపూర్‌లో మాట్లాడారు. సంక్షేమం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, కాలువ పనులు కోసం రాజకీయాలు చేయొద్దని పార్టీలకు హితవు పలికారు. మెట్ట ప్రాంతం గన్నేరువరం మండలానికి మిడ్‌మానేరు ప్రాజెక్టు నుంచి ఉపకాలువ ద్వారా సాగు నీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, ప్రస్తుతం డీ9 ఉపకాలువకు అనుసంధానంగా 1ఎల్ కాలువ నిర్మాణానికి అడ్డంకిగా మారిని భూమి కాంగ్రెస్‌కు చెందిన వ్యక్తిదని, గత మండల పరిషత్ ఎన్నికల్లో పోటీ చేశారని గుర్తు చేశారు. కాలువ నిర్మాణానికి సంబంధించి ఈ నెల 22న గ్రామసభ నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. కాలువ పనుల నిర్మాణానికి చిత్తశుద్ధితో ఉన్నామని, దీనిపై ప్రభుత్వం, ప్రజాప్రతినినిధులపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సరికాదన్నారు.

నిధుల విడుదలపై హర్షం

చొప్పదండి: కొండగట్టు దేవస్థానానికి రూ.100 కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని రెవెళ్లిలో హనుమాన్ యూత్ క్లబ్ సభ్యులు శనివారం 101 కొబ్బరి కాయలు కొట్టారు. యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బందారపు అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ నామస్మరణ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లింగమ్మ, ఉపసర్పంచ్ కొమురయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గణపతి, సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.

చిత్ర కథ

ఆటోలదే హవా..!


నగరంలో ఆటో వాలాల ఇష్టారాజ్యం కొనసాగుతోంది. రోడ్డుపైకి వస్తే నిబంధనలు బేఖాతరు చేస్తున్నారు. అడ్డాల మీద ఉండాల్సిన ఆటోలు నడిరోడ్డుపైకి వస్తున్నాయి. బస్సులకు అడ్డంగా నిలుపుతూ ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆటోవాలాలపై చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, కరీంనగర్



మట్టి లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

గంగాధర: నారాయణపూర్ చెరువు నుంచి రేగడి మట్టిని తరలిస్తున్న లారీలను శనివారం చర్లపల్లి గ్రామస్తులు అడ్డుకున్నారు. ఎటువంటి అనుమతి లేకుండా కొద్ది రోజులుగా చెరువు నుంచి ఇటుకబట్టీల నిర్వాహకులు మట్టి తరలిస్తున్నారని ఆరోపించారు. మట్టి తరలించకుండా, నారాయణపూర్ చెరువుకు నీరు పంపింగ్ చేయడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేత



చొప్పదండి: మహా శివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా పట్టణానికి చెందిన ఆటోడ్రైవర్ దుర్గయ్య తారు రోడుపై గుంతలను పూడ్చివేశాడు. ఐదేళ్లుగా ఆటోలో మట్టిని తీసుకొచ్చి ఎక్కడ గుంతలు ఏర్పడినా పూడ్చుతూ పలు సన్మానాలు పొందాడు. శివకేశవాలయం వార్షిక ఉత్సవాల నేపథ్యంలో మహాశివరాత్రి నుంచి వచ్చే శుక్రవారం వరకు గుంతలను పూడ్చేందుకు నడుం బిగించగా భక్తులు అభినందిస్తున్నారు.